<u>**Rangoli Competetion is conducted to Rajiv Nagar Colony villagers.**</u>



పాఠశాల వద్ద గ్రామస్థులతో లయోలా విద్యార్థులు

తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ కాలనీలో రంగోలి పోటీలు

**వేంపల్లి, జనవరి 10 (ప్రభన్యూస్)** :రాజీవ్ నగర్ కాలనీలో ట్రిపుల్ఐటీ ఆర్కెవ్యాలీ విద్యార్థులు నిర్వహించిన క్యాంపు గురువారానికి 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామస్తులకు రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 22 బృందాలు పాల్గొన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లెమన్ అండ్ స్పూన్ , మ్యూజికల్ ఛైర్స్, గంటిబాగ్స్, రన్నింగ్ రేస్, చిత్రలేఖనం, వ్యాస వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గ్రామంలోని యువతకు కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, టెంకాయలు విసిరే ఆటలు, ఖోఖో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా.యం. ఎస్ బ్రహ్మానందయ్య మాట్లాడుతూ గెలుపొందిన విజేతలకు జనవరి 11వ తేదీన బహుమతులను అందజేస్తామన్నారు. ఈ ఆటల పోటీల వలన దేహ దారుఢ్యం రాటు తేలుతుందన్నారు. ఇతర వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉషారాణి, దస్తగిరి, గోవర్ధన్, సరస్వతి, సవిత, వాలెంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలలో విద్యార్థులు



## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. జాతీయ సేవా పథకంలో భాగంగా ఆరోరోజు కాలనీలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న జన్మ భూమి-మా ఊరు కార్యక్రమాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పోటీల్లో 22 బృందాలు పోటీలో పాల్గొన్నాయి. కాగా అక్కడి పాఠశాల విద్యార్థు లకు లెమన్‌అండ్ స్పూన్, మ్యూజికల్స్ చైర్, గండిబ్యాగ్స్, రన్నింగ్‌రేస్, చిత్రలేఖనం, వ్యాసరచన తదితర పోటీలు నిర్వ హించారు. ఈ విజేతలకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం బహుమతులను ప్రదానం చేస్తామని ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ బ్రహ్మానందయ్య తెలిపారు. ఆటల వల్ల విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు లభిస్తాయని బ్రహ్మానందయ్య ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు సంగ మేశ్వరరెడ్డి, దస్తగిరి, గోవర్ధన్, సరస్వతి, వాలంటీర్లు పా ల్గొన్నారు.

## కోలాహలంగా ముగ్గుల పోటీలు

వేంపల్లె, జనవరి 10 : ఇడుపుల త్రిపుల్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ పదవ విభాగం అధికారి బ్రహ్మానందయ్య ఆధ్వర్యంలో త్రిపుల్‌ఐటీ విద్యార్థులు ఐదు రోజులుగా రాజీవ్ కాలనీలో ప్రజలతో మమేకమై స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం విద్యార్థులు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రధాన వీధులను శుభ్రం చేయడంతో పాటు పిచ్చిమొక్కలను తొలగించి మొక్కలు నాటించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలనీ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో త్రిపుల్‌ఐటీ విద్యార్థులు, రాజీవ్ కాలనీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలీగే మండలంలోని నేలవరంతాండాలో ఎన్‌ఎస్ఎస్ ఐదవ విభాగం అధికారిణి మీనాక్షిదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు కొనసాగుతోంది. ఆ గ్రామంలో మహిళలకు, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.